

నేటి దినపత్రిక

# సూర్య అన్నమయ్య

www.suryaa.com

ఆదివారం | 28 డిసెంబర్ 2025

పేజీలు 8






# ప్రజాదర్బార్‌తో సమస్యలకు పరిష్కారం

## ఒంటిమిట్ట ప్రజా దర్బార్‌లో పాల్గొన్న తెదేపా నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు

**ఒంటిమిట్ట ,మేజర్ న్యూస్:** ప్రజలకు ఏ సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకురావాలని,ప్రజా సమస్యలను తక్షణమే అధికారులు పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని, ప్రజా దర్బార్ లో వచ్చే సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేసారు. శనివారం నాడు స్థానిక మండల కేంద్రమైన ఒంటిమిట్ట పార్టీ కార్యాలయం నందు చమర్తి ప్రజా దర్బార్ నిర్వహించి ప్రజల నుంచి అర్జీలను ఆయన స్వీకరించారు. అదేవిధంగా ప్రజాదర్బార్ లో అధికంగా వచ్చిన వాటిలో భూ ఆక్రమణలు,భూమి ఆన్లైన్ సమస్యలు,నూతన పెన్షన్,నూతన ఇండ్ల నిర్మాణం కొరకు అర్జీలు ప్రధానంగా ఉన్నాయి. ఈ సందరేగా చమర్తి జగన్ మోహన్ రాజు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందన్నారు.ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కరించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గజ్జల నరసింహారెడ్డి,జడ్పిటిసి ముద్దుక ృషా?రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి ఆలూరు వెంకటసుబ్బయ్య,సీనియర్ నాయకులు ఎస్.వి రమణ,బొద్దె వెంకటరమణ,ఎంపీటీసీ సుంకేసుల భాష,మండల క్లస్టర్ ఇంచార్జ్ తుమ్మలగుంట ఈశ్వరయ్య,మామిళ్ళ రామ క ృష?య్య,కోనరాచపల్లె బాష, నామాల వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# నవోదయ విద్యార్థిని శివానికి పీఎం జాతీయ బాలపురస్కారం

- రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా పురస్కారం ప్రదానం



**మదనపల్లె రూరల్, మేజర్ న్యూస్ :** మదనపల్లె జవహర్ నవోదయ విద్యాలయంలో కామర్స్ విభాగంలో 12వ తరగతి చదువుచున్న విద్యార్థిని శివాని ప్రధాన మంత్రి జాతీయ బాల పురస్కారానికి ఎంపికైంది. 26వ తేది శుక్రవారం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా అందుకుంది. జావెలిన్ త్రో,షాట్ పుట్‌లో కనబరుస్తున్న ప్రతిభను గుర్తించి ఈ పురస్కారానికి ఎంపిక చేశారు. శివాని 2023 గుజరాత్‌లోను

మిగతా 2లో



# సమస్యల పరిష్కారానికి అధికారులు చొరవ చూపాలి

- ◆ సమస్యలను గుర్తించడం అధికారులు బాధ్యత,,
- ◆ ఒంటిమిట్ట అభివృద్ధి కోసం కలసికట్టుగా పని చేద్దాం
- ◆ తెదేపా నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు

**ఒంటిమిట్ట, మేజర్ న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రథమ ప్రాధాన్యతనిస్తూ అధికారులు పనిచేయాలని నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్‌మోహన్‌రాజు తెలియజేశారు. శనివారం ఒంటిమిట్ట ఎంపీడీవో కార్యాలయం నందు మండల స్థాయి అధికారులతో చమర్తి జగన్ మోహన్ రాజు సమీక్షా సమావేశాన్ని

మిగతా 2లో



## కెరీర్ గైడెన్స్‌పై విద్యార్థి రెడ్డి తాహీర్ ప్రతిభ

**పెద్దతిప్పసముద్రం, మేజర్ న్యూస్:** పెద్దతిప్పసముద్రం మండలంలోని కందుకూరు జిల్లా పరిషత్ విద్యార్థి రెడ్డి తాహీర్ ప్రతిభకనబరిచాడు జిల్లా సమగ్ర శిక్షా అభియాన్ అద్వర్యంలో నిర్వహించిన జిల్లాస్థాయి కెరీర్ గైడెన్స్ఎక్సిబిషన్ ఏ రోనాటికల్ ఇంజనీరింగ్ ఆర్టిఫిషియల్ ఇంజనీరింగ్ పై ప్రసంగించినట్లు ఉపాధ్యాయుడు శ్రీనివాస్ రెడ్డి తెలిపారు .జిల్లాసర్వశిక్షా అభియాన్ జిల్లా అధికారి అనురాధ చేతుల మీదుగా ప్రశంసాపత్రం విద్యార్థి అందుకున్నట్లు ఆయన తెలిపారు .విద్యాశాఖాధికారులు నారాయణ గౌస్ పీర్ ప్రధానోపాధ్యాయుడు సుబ్రహ్మణ్యం, పాఠశాల ఉపాధ్యాయులు,తోటి విద్యార్థులు అభినందించారు .

## నేడు మోటార్ సైకిల్ వేలం

**రాయచోటి ప్రతినిధి మేజర్ న్యూస్ :** రాయచోటి పట్టణంలోని అర్బన్ పోలీస్ స్టేషన్ లో ఆదివారం నాడు టీవీఎస్ మోటార్ సైకిల్ ను కోర్టు ఆదేశాల మేరకు వేలం వేయడం జరుగుతుందని అర్బన్ సీఐ చలపతి ఒక ప్రయోగంలో పేర్కొన్నారు. 24/2018 కేసుకు సంబంధించి టీవీఎస్ మోటార్ సైకిల్ AP02 M 4647 కోర్టు ఆదేశాల మేరకు బహిరంగ వేలం పద్ధతిలో విక్రయించబడునని తెలిపారు. కావున వేలం లో పాల్గొనదలచిన ఆసక్తిగల వ్యక్తులు ఆదివారం ఉదయం 11 గంటలకు రాయచోటి అర్బన్ పోలీస్ స్టేషన్ నందు హాజరుకావాలని ఆయన తెలిపారు. వేలంలో పాల్గొనదలచిన వారు చెల్లుబాటు అయ్యే గుర్తింపు పత్రాలు తీసుకొని రావాలన్నారు. వేలం పూర్తయిన తరువాత వేలం ప్రక్రియ పై నివేదికను కోర్టుకు సమర్పించబడుతుందన్నారు. వేలం నిర్ణయం స్టేషన్ హౌస్ ఆఫీసర్ అధీనంలో ఉంటుంద న్నారు. వేలం ప్రక్రియ చట్ట ప్రకారం నిర్వహించబడును. ఏవైనా ప్రభుత్వ బకాయిలు లేదా చట్టపరమైన అడ్డంకులు వేలం రోజున తెలియజేయబడునన్నారు.

## నవోదయ విద్యార్థిని శివానికి పీఎం జాతీయ బాలపురస్కారం

**(మొదటి పేజీ తరువాయి)** 2024లో బెంగుళూరులో జరిగిన పారా జాతీయ క్రీడల్లో జావలిన్ త్రోలోను,షాట్ పుట్ లోను రెండేళ్లు రెండు విభాగాల్లోను బంగారు పతకాలను సాధించింది.2023 లో థాయ్‌లాండులో జరిగిన అంతర్జాతీయ పారా స్పోర్ట్స్ జావలిన్ త్రోలోను,షాట్ పుట్ లోను రెండు బంగారు పతకాలు సాధించింది.2024లో థాయ్‌లాండ్ దేశంలో జరిగిన అంతర్జాతీయ పారా స్పోర్ట్స్ లో షాట్ పుట్ పోటీలలో బంగారు పతకాలు సాధించింది.గత నాలుగేళ్లుగా శివాని జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో సాధిస్తున్న విజయాలను దృష్టిలో ఉంచుకొని ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి ఈ పురస్కారానికి దరఖాస్తు చేయించినట్లు ప్రిన్సిపాల్ గీత తెలిపారు.జాతీయస్థాయిలో పురస్కారం అందుకున్న శివాని విద్యాలయానికి,జిల్లాకు,రాష్ట్రానికి గర్వకారణమని ప్రిన్సిపాల్ తెలిపారు.పువ్వు పుట్టగానే పరిమలించినట్లు అన్న సూక్తిని నిజం చేసి ప్రతిభ చాటిన శివానికి నవోదయ ఉపాధ్యాయులు,అధ్యాపకులు,విద్యార్థులు,పట్టణ ప్రముఖులు అభినందనలు తెలియజేశారు.

## రిలే నిరాహార దీక్షలో పాల్గొన్న శరత్ కుమార్ రాజు




**రాజంపేట మేజర్ న్యూస్:** రాజంపేట జిల్లా సాధన సమితి ఆధ్వర్యంలో జిల్లా పునర్విభజన మొదలైన దినం నుంచి వినుత రీతిలో రాష్ట్ర ప్రభుత్వానికి రాజంపేట ప్రజల యొక్క ఆకాంక్ష తెలియజేయాలని నిరసన కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. రాజంపేట జేఏసీ ఆధ్వర్యంలో శనివారం రిలే నిరాహార దీక్ష 18వ రోజు విద్యావేత్త, మాజీ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు శరత్ కుమార్ రాజు, ఊటుకూరు గ్రామ ప్రజలు రిలే నిరాహార దీక్షలో కూర్చోవడం జరిగింది రాజంపేటలో విద్యార్థులు ప్రజలు స్వఛ్ఛందంగా రోడ్లమీదకి వచ్చి సంఘీభావంగా పాత బస్టాండ్ లో మానవహారంగా ఏర్పడి వుయ్ వాంట్ అంటూ క్లాప్స్ కొడుతూ రాష్ట్ర ప్రభుత్వానికి నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యావేత్త ,మాజీ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు శరత్ కుమార్ రాజు, కాంగ్రెస్ పార్టీ పూల భాస్కర్ రాజశేఖర్ నాయక్, సుధాకర్, డి ఎస్ రావు, నీలి ఈశ్వరయ్య, నందగోపాల్, టింబర్ డిపో మౌలాలి, ఊటుకూరు సుబ్బరాయుడు, సంజీవ నాయుడు,కట్టూరు నాగభూషణ్ రెడ్డి, శంకరయ్య చారి, నారా శివకుమార్ నాయుడు , రెడ్డయ్య నాయుడు, శంకర్ రాజు తదితరులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని జిల్లా కేంద్రం చేయాలని నినాదాలు చేయడం జరిగింది.

## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన



**బి.కొత్తకోట,మేజర్ న్యూస్:** బెంగుళూరు నగరం,మహాదేవపుర, మహేశ్వరి నగర్ నందు వైదేహి ఆసుపత్రి సౌజన్యంతో యంగ్ ఇండియా పౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించిందని ఫౌండేషన్ వ్యవస్థాపకులు తగాది రాజశేఖర్ పేర్కొన్నారు.సుమారు 300 మంది ప్రజలు హాజరు కాగా వారికి వైదేహి ఆసుపత్రి వైద్యులు పరీక్షలు నిర్వహించి ఉచితంగా చికిత్స మరియు మందులు అందజేయడం జరిగిందన్నారు.సేవా కార్యక్రమాలలో తమ ఫౌండేషన్ ఎల్లప్పుడూ ముందు ఉంటుందన్నారు. ఇందుకు సహకార అందించిన వైదేహి ఆసుపత్రి వైద్యులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో 15 మంది వైద్యులు,ఆసుపత్రి సిబ్బంది,వాసుదేవ్ రెడ్డి,హరీష్ కుమార్,యంగ్ ఇండియా సేవా ఫౌండేషన్ సెక్రటరీ లక్ష్మణ్,సభ్యులు ప్రదీప్,దీపిక,స్వర్ణ రాజారెడ్డి మరియు భువనేశ్వరి బలగ పాల్గొన్నారు.రాజారెడ్డి బెట్టకొండ వైద్యశిబిరానికి విచ్చేసిన వారికి భోజన వసతి కల్పించారు.



## ఘనంగా క్లస్టర్ ఇంచార్జ్ జన్మదిన వేడుకలు

**రాజంపేట, మేజర్ న్యూస్:** రాజంపేట పట్టణంలోని మన్నూరు సిక్స్ లైన్ క్లస్టర్ ఇంచార్జ్ లింగాల శీను జన్మదిన వేడుకలు యన్ టి ఆర్ సర్కిల్‌లో ఆయన స్నేహితులు టీడీపీ కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ముందుగా కేక్ కట్ చేసి ఆయన స్నేహితు లు డప్పు వాయిద్యాల మధ్య పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. స్నేహితులు జాబీర్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో కార్యకర్త నుండి క్లస్టర్ ఇంచార్జ్ గా ఎంపిక కావడం జరిగింది అన్నారు. రానున్న రోజుల్లో కూడా పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తకు అందుబాటులో ఉంటూ సహాయ సహకారాలను అందిస్తుండడం అభినందనీయమన్నారు. రానున్న రోజుల్లో కూడా ఇలాంటి వేడుకలు మరెన్నో జరుపుకోవాలని వారి మిత్రులు ఆకాంక్షించారు.కార్యక్రమంలో అనుముల గుండం మనోహర్, వినయ్ రెడ్డి,మని, నాని, చక్రి,జయ, నాగరాజపాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి అధికారులు చొరవ చూపాలి



**(మొదటి పేజీ తరువాయి)**నిర్వహించారు.ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ ఒంటిమిట్ట వ్యాప్తంగా భూ అక్రమాలపై విచారణ చేసి భూములను స్వాధీనం చేసుకోవాలన్నారు,అదేవిధంగా రైతులకు సకాలంలో సబ్సిడీ విత్తనాలు అందించి ఆదుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులకు సూచించారు.అదేవిధంగా గ్రామాల్లో పారిశుద్ధ్యం మెరుగుపరచాలని,కనీస మౌలిక వసతులు కల్పించాలని చమర్తి సూచించారు.అనంతరం మండల అభివృద్ధికి అధికారులు తెలుగుదేశం పార్టీ నాయకుల సమన్వయంతో కలిసి పని చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అన్ని శాఖల మండల స్థాయి అధికారులు తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గురువులకు పనిభారాలు పెంచితే , నాణ్యమైన విద్య ఎలా అందుతుంది?

### -ఏపిటిఎఫ్ జిల్లా ప్రెసిడెంట్ కుమార్ యాదవ్



**కలికిరి మేజర్ న్యూస్:** రోజురోజుకు ఉపాధ్యాయులకు ఆన్ లైన్ పనులు, రాతపనులు పెంచేస్తూ టార్గెట్లు నిర్దేశించడం వలన విధ్యార్థులలో నాణ్యమైన విద్య ఏవిధంగా సాకారమౌతుందని ఏపి టీచర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు కుమార్ యాదవ్ ప్రశ్నించారు. ఓవైపు విద్యాప్రమాణాలు పెంచుతున్నట్టు చెబుతూ, తద్విరుద్ధంగా ఉపాధ్యాయులు కు రకరకాల ఆన్ లైన్ పనులు, రాతపనులు, పథకాల అమలు, రికార్డుల నిర్వహణ పెంచుకుంటూ పోతూ మానసిక ఒత్తిడికి గురిచేయడం ఏమాత్రం సబబుగా లేదని, ఈ పనిభారాలను పూర్తిగా తగ్గించి బడిలో విద్యాబోధనకే గురువులను పరిమితం చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులకు పనిభారం తగ్గిస్తే విద్యాబోధన నిరాటంకంగా జరుగుతుందని, విధ్యార్థులకు ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. కానీ ప్రకటనలకూ, కార్యచరణలకూ పొంతన ఉండడం లేదని, ఇలాగే కొనసాగితే ప్రభుత్వ బడులకు వచ్చే విధ్యార్థులు నష్టపోతారని, ఇది ఆమోదయోగ్యం కాబోదని, పనుల ఒత్తిడి నిర?యాలను ఆపాలని కుమార్ యాదవ్ సూచించారు. అత్యధిక సంఖ్యలో గల ఏకోపాధ్యాయుల పరిస్థితి మరింత దురరంగా మారిందని, తీవ్ర పనిభారం తో పాటు అత్యవసరాలకూ సెలవు కూడా వినియోగించుకోలేక పోతున్న దుస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. ఏకోపాధ్యాయ పాఠశాలల్లో అకడమిక్ ఇన్ స్ట్రక్టర్లను నియమించి పరిష్కారం చూపాలని కుమార్ యాదవ్ డిమాండ్ చేశారు. పదవ తరగతి పరీక్షలు సమీపిస్తున్న తరుణంలో విధ్యార్థుల్లోనూ తీవ్ర ఒత్తిడికి గురిచేసే విధానాలు సరిదిద్ది , మానసిక పునరుత్తేజిత, స్వేచ్ఛాయుత వాతావరణం కలిగించాలని సూచించారు. ఉదయం, సాయంత్రం అదనపు తరగతుల నిర్వహణ, సెలవులు, విరామం, ఆటలు లేకుండా యాంత్రాల్లాగా చూడడంవలన అంతంతమాత్రంగానే అవకాశాలు, సౌకర్యాలు గల, అత్యధికులైన గ్రామీణ, పేద, మధ్యతరగతి కుటుంబ నేపథ్యం గల పిల్లలు, వారి తల్లిదండ్రులు చాలారకాలుగా సమస్యలు ఎదుర్కొనే పరిస్థితి ఉందని, అన్ని అంశాలనూ ద ృష్టియందుంచుకుని క్షేత్రస్థాయిలో వాస్తవాలను గుర్తెరిగి విధానాలను రూపొందించి ప్రయోజనకర కార్యచరణ అమలు చేయాలని కుమార్ యాదవ్ సూచించారు.

## విద్యార్థినులు ధైర్యసాహసాలతో ముందుకు సాగాలి

**- బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ బాలకృష్ణమూర్తి పిలుపు**



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** మదనపల్లి బాలికల ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు ప్రిన్సిపాల్ గోపతి బాలకృష్ణమూర్తి అధ్యక్షతన వీర్ బాలదినోత్సవం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా భారతదేశ సార్వ భౌమాధికార రక్షణకు నేటి బాలలు రేపటి కర్తలుగా రాణించాలనే లక్ష్యంలో భాగంగా ప్రతి విద్యార్థిని క్రమశిక్షణతో ఎలాంటి ప్రభావాలు లేకుండా ధైర్యంగా తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు,పెద్దలపట్ల మంచి భావాలు కలిగి కుటుంబ అభివృద్ధి ద్వారా దేశ అభివృద్ధి సాధించాలన్నారు.ప్రతి తల్లి,ప్రతి తండ్రి,ప్రతి ఒక్కరూ పిల్లలను గౌరవంతో వారి ఆత్మాభిమానం దెబ్బతినకుండా చూసుకోవాలని కోరారు.డిజిటల్ ఇండియా వైపు పయనిస్తూ మారుతున్న పరిస్థితులకు అనుకూలంగా చెడును గుర్తించి చెడుపై పోరాటం చేస్తూ దుష్టశక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు.ప్రధాని నరేంద్ర మోడీ సందేశాన్ని ప్రదర్శించి వందలాది మంది విద్యార్థినులను ప్రధాని భావాలను వారికి వినిపించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సీనియర్ అధ్యాపకురాలు శివపార్వతి దేవి మాట్లాడుతూ పిల్లలకు పిల్లల భవితకు అవసరమైన సూచనలు అందించారు.సీనియర్ అధ్యాపకులు వెంకటరమణ మాట్లాడుతూ పిల్లల ఉద్దేశించి అనేక మంచి సూచనలు అందించారు.అనంతరం ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ సేగు రెడ్డెప్ప రెడ్డి మాట్లాడుతూ విద్యార్థినులకు క్రమశిక్షణ గూర్చి వివరించారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు సతీష్ కుమార్ రెడ్డి,చంద్ర మోహన్,శ్రీదేవి,మాలతి,రాజేశ్వరి,విద్యార్థినులు పాల్గొన్నారు.

## చైన్ స్నాచింగ్ కేసులో కర్ణాటక కు చెందిన దొంగ అరెస్ట్



**కలికిరి మేజర్ న్యూస్:** కలికిరి మండలం మరియు టౌన్, పీలేరు రోడ్డు లోని రైతు నేస్తంఎరువుల అంగడి వెనుక చదివేవాండ్లపల్లి లో కాపురం ఉండే లేట్ చదివే నరసింహా రెడ్డి భార్య చదివే అరుణ కుమారి(66) ఆమె ఒంటరి మహిళ. ఈమె పిల్లలు ఉద్యోగరిత్యా హైదరాబాద్ మరియు వైజాగ్ లో ఉంటున్నారు. ఈమె ఒంటరిగా ఉండడం గమనించి, ఆమె ఇంటి పక్కనే ఉండే అబ్దుల్లా ఆమె బంగారు చైన్ ధరించి ఉండడం, ప్రస్తుతం బంగారు రేటు బాగా పెరగడంతో, దొంగతనం చేయాలంటే అబ్దుల్లా ఆమె ఇంటి పక్కనే ఉండటంతో ఆమె తనను గుర్తు పడుతుంది అని భావించి, కర్ణాటక రాష్ట్రం, బెంగుళూరు సిటీ, డీజే హళ్లి, మోడీ రోడ్ కు చెందిన అతని స్నేహితుడు ఫైరోజ్ ను కలికిరికి పిలిపించి, ఇద్దరు ప్లాన్ చేసుకొని, అరుణ కుమారి ఇంటికి ఫైరోజ్ ని పంపించి, ఆమె ఇల్లు బాడుగకు కావాలి అని మాటల్లో పెట్టి, ఆమె మెడలో ఉన్న బంగారు చైన్ లాక్కొని పారిపోయాడు. ఈ దొంగతనం విషయంగా అరుణ కుమారి ఫిర్యాదు పై కలికిరి అప్ గ్రేడ్ పోలీస్ స్టేషన్ ఎస్సై పి.వి.రమణ కేసు నమోదు చేశారు. స్టేషన్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, కె.రామచంద్ర మరియు అన్నమయ్య జిల్లా సి సి ఎస్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్ ఆధ్వరంలో హెడ్ కానిస్టేబుల్ రాజేంద్ర ప్రసాద్, కానిస్టేబుల్ విజయ్ కుమార్ మరియు సి సి ఎస్ సిబ్బంది కలిసి, ఈ నేరం జరిగిన ప్రదేశంకు సమీపంలోని సి.సుబ్రహ్మణ్యం రెడ్డికి చెందిన రైతు నేస్తం ఎరువుల అంగడికి ఉన్న సీసీ కెమెరాలలో లభించిన ఫూటేజ్ ఆధారంగా, కర్ణాటక కు చెందిన ఫైరోజ్ ను అరెస్ట్ చేసినట్లు, ఇంకా అబ్దుల్లా పరారీలో ఉన్నట్లు, అతనిని పట్టుకోవడం కోసం ఒక స్పెషల్ టీం ను పంపినట్లు తెలిపినారు. ఈ కేసు ఛేదనలో మరియు ముద్దాయి అరెస్ట్ కు సీసీ కెమెరా ఫూటేజ్ ఉపయోగపడిందని, ప్రతి ఒక్కరు షాపులు, ఇండ్ల లోపల మరియు బయట రోడ్డు కనబడే విధంగా సీసీ కెమెరాలు పెట్టుకుంటే పోలీస్ వారికి అవి మూడో కంటిలాగా పనిచేస్తాయి అని ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, కె.రామచంద్ర తెలిపారు.

## పార్థివదేహాలకి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్సీ బత్యాల



**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్:** రైల్వేకోడూరు మండలం వి.పి.ఆర్ కండ్రిగ పంచాయతీ పెద్దరాసపల్లి గ్రామ నివాసి అండ్లూరు రామలక్ష్మమ్మ, అదేవిధంగా రైల్వేకోడూరు మండలం వి.పి.ఆర్ కండ్రిగ పంచాయతీ సిద్దిరాజుకండ్రిక గ్రామ నివాసి కొండూరు సుజాత మృతి చెందగా శనివారం వారి పార్థీవదేహాలకి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలియజేసిన మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల చంగల్ రాయలు ఈ కార్యక్రమంలో పలువురు కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ భాగ్యవతమ్మ జ్ఞాపకార్థం చైతన్య సంస్థలో అన్నవితరణ



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** స్థానిక దేవత నగర్ నందు గల చైతన్య అనాధాశ్రమం నందు ప్రముఖ హేతువాది పరివర్తన స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ కె.వెంకట్ సతీమణి డాక్టర్ భాగ్యవతమ్మ 82వ జయంతిని పురస్కరించుకొని ఆమె జ్ఞాపకార్థం అన్నవితరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వెంకట్ మరియు చెందిన వారి కుమార్తె సృజన యుఎస్ఏ మరియు రిటైర్డ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ శివరామిరెడ్డి పిల్లలకు అన్నదాన వితరణ చేస్తూ వారి ఆలనా పాలనా అడిగి కనుకొన్నారు. ఈ సందర్భంగా వెంకట్ మాట్లాడుతూ ఎంతోమంది పుణ్యఫలం కోసం దేవాలయాలు,తీర్థాలు సందర్శిస్తుంటారని కానీ ఇంతమంది చిన్నారులకు సేవ చేస్తున్న చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థయే ఒక భగవన్నిలయమన్నారు.తదుపరి ఆనంద వృద్ధాశ్రమంలో ఉన్నటువంటి వృద్ధులకు స్వయంగా వడ్డించి వారితో కాసేపు గడిపి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ యొక్క సేవలు అభిలషనీయమని కొనియాడారు.ఎటువంటి ఆర్థిక ఆదరణ లేకపోయినా కేవలం దాతల సహాయ,సహకారాలతో ఇంత పెద్ద ఆశ్రమం నడపడం చాలా గొప్ప విషయమని,కాబట్టి ప్రతి ఒక్కరూ మానవసేవయే మాధవసేవ అని భావించి చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థకు విరివిగా విరాళాలు ఇవ్వాలన్నారు.ఈ సందర్భంగా సంస్థ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ ఎంపీ ఆనందన్,డాక్టర్ జి.వి.యస్.బాబు మరియు జనరల్ సెక్రెటరీ కవితా రాణిలు సంస్థ జ్ఞాపికను బహుకరించడం జరిగింది.ఈ కార్యక్రమలో ముత్తు ఆంగ్ల మాధ్యమ పాఠశాల అధ్యాపక సిబ్బంది,ఆనంద వృద్ధాశ్రమ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## రాజంపేట జిల్లా కోసం వీరి మొర ఆలకించేదెవరు?






**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్:** రైల్వే కోడూరులో గత నెల రోజులుగా జేఏసీ అధర్యంలో రాజంపేట జిల్లా కోసం జరుగుతున్న పరిణామాలపై ఏ రాజకీయ పార్టీ కూడా స్పందించలేదని ,ఏ పార్టీలో కూడా చలనం లేదని వాపోతున్నారు.నియోజక వర్గంలో ఉన్న మొత్తం ప్రతి ఒక కళాశాల నుండి హైస్కూల్ విద్యార్థులు వరకు నిరవధికంగా నిరాహారదీక్షలు, ర్యాలీలు రాస్తారోకోలు గత నెల రోజులుగా చేస్తున్న ఏ పార్టీ గాని, అధికారు పార్టీ పదవులు పొందిన వారు కానీ ఖచ్చితంగా మేము పోరాడి జిల్లా తీసుకువస్తాం అని ఏ నాయకులు బయట పెట్టలేదని నియోజకవర్గ ప్రజలు నిరుత్సాహం పడుతున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల కోసం కొంత మంది అవకాశవాదులు డ్రామా ప్లే చేస్తున్నారని సమాచారం కూడా లేకపోలేదని ప్రతి మండలాల్లో గుసగుసలు వెల్లువెత్తుతున్నాయని సమాచారం.ఏది ఏమైనప్పటికి కొన్ని రోజులుగా రైల్వే కోడూరు ప్రతి ఒక స్కూల్ యాజమాన్యం , కళాశాల యాజమాన్యంతో సహా విద్యార్థినీ విద్యార్థులు ఉపాధ్యాయులు ప్రిన్సిపాల్స్ స్కూల్ వ్యాన్ లతో కూ అన్ని విద్యా సంస్థలు నుండి పోరాటం చేస్తున్నా కూడా అటు ప్రభుత్వంలో, ఇటు స్థానిక నాయకుల్లో ఫలితం కనబడలేదని మేధావులు అంచనాలు తారుమారు అవుతున్నా యని ప్రజల్లో చైతన్యం సన్నగిల్లిందని చెప్పవచ్చు. జిల్లాను గట్టిగా నిలబడి తెస్తామని ఏ పార్టీ తరపున ముందుకు రావడంలేదని దీనివల్ల ప్రజల్లో అపనమ్మకం ఏర్పడే చాలా వరకు ఉందని అభిప్రాయపడు తున్నారు. శనివారం అదేవిధంగా కొణిదెల అభిమాన సైతం మెగాస్టార్ చిరంజీవి అభిమానులు ఆధ్వర్యంలో ఐదు మండలాల నుంచి జేఏసీ కి మద్దతుగా నిలిచిన మెగాస్టార్ చిరంజీవి, డిప్యూటీ సిఎం పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అభిమాన సంఘాలు జిల్లా కేంద్రంగా ప్రకటించాలని వారి గళాన్ని విజయవాడకు వినిపించేలా గట్టిగా గళాన్ని జై చిరంజీవ జై పవర్ స్టార్ అని రాజంపేట జిల్లా కేంద్రంగా ప్రకటించాలని ఉగ్రూతలూగుతూ ర్యాలీలో నిరాహార దీక్షలో రాస్తారోకోలులో పాల్గొని నలుమూలల నుండి వచ్చిన కొణిదెల అభిమాన సంఘాలు జిల్లా కోసం ప్రకటించాలని కోరుతూ జై చిరంజీవ జై పవన్ కళ్యాణ్ అని కేకలతో మారు మ్రోగించారు.

## తెలుగుదేశం పార్టీ తోనే సామాజిక న్యాయం

**-టిడిపి ఉపాధ్యక్షుడికి ఘనంగా సత్కరించిన టిడిపి నేతలు**

**సిద్ధవటం మేజర్ న్యూస్:** పార్టీ పదవుల్లో సిద్దవటం మండలానికి సముచిత న్యాయం జరిగిందని టిడిపి మండల అధ్యక్షులు కేతిబోయిన రాజశేఖర్ తెలిపారు మండల కేంద్రమైన సిద్ధవటం టిడిపి కార్యాలయంలో శనివారం టిడిపి రాజంపేట పార్లమెంట్ ఉపాధ్యక్షుడునాగ ముని రెడ్డికి, ఘనంగా సత్కరించి గజమాలలు వేశారు టిడిపి మండల అధ్యక్షులు రాజశేఖర్ మాట్లాడుతూ టిడిపి పార్టీ విజయం కోసం నిరంతరం కష్టపడ్డ కార్యకర్తలకు టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు నాయకత్వంలో అన్ని సామాజిక వర్గాలకు పార్టీ పదవుల్లో న్యాయం జరిగిందని తెలిపారు రాబోయే ఎంపీటీసీ జెడ్పీటీసీ, సర్పంచ్ ఎలక్షన్లో గెలిపే ధ్యేయంగా పనిచేయాలని తెలిపారు టిడిపి పార్లమెంట్ ఉపాధ్యక్షులు నాగ ముని రెడ్డి మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు గ్రామస్థాయి నుండి పార్టీ పదవుల్లో న్యాయం జరుగుతుందని తెలుగుదేశం పార్టీలో అన్ని సామాజిక వర్గాల కుటుంబాలకు న్యాయం జరుగుతుందని తెలుగుదేశం పార్టీ విజయం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి, చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, రాజంపేట టిడిపి ఇంచార్జ చమర్తి జగన్మోహన్ రాజు సూచించిన మేరకు నిరంతరం పార్టీ అభివృద్ధి కోసమే అహర్నిశలు కష్టపడతా అని తెలిపారు టిడిపి రాజంపేట నియోజకవర్గ బీసీ నాయకులు కాడే చెంచయ్య నాయుడు మాట్లాడుతూ ప్రతి కార్యకర్తకు టిడిపి పార్టీలో న్యాయం జరుగుతుందని రాబోయే స్థానిక ఎలక్షన్లో అన్ని స్థానాల్లో టిడిపి విజయం సాధిస్తుందన్నారు ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు రాజశేఖర్, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు చెంచయ్య నాయుడు, రాష్ట్ర వాణిజ్య, అధికార ప్రతినిధి గంజి సుబ్బరాయుడు అసెంబ్లీ రైతు విభాగపు కార్యదర్శి మల్లు వెంకట సుబ్బారెడ్డి రెడ్డి సంఘం జిల్లా కార్యదర్శి ఓబులరెడ్డి ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు శ్రీనివాసులు, గ్రామ కమిటీ అధ్యక్షుడు బూసి కృష్ణారెడ్డి జి సిద్దయ్య, రాజారాం,పార్ల శ్రీనివాసులు, నాగభూషణం, ఎద్దుల శ్రీనివాసులు తదితర టిడిపి నేతలు పాల్గొన్నారు.



సూర్య
www.suryaa.com



## రక్తదాన శిబిరానికి విశేష స్పందన..




**ములకలచెరువు, మేజర్ న్యూస్:** ములకలచెరువు మండలకేంద్రంలో శనివారం మనం సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించింది. గతంలో మనం సేవా సమితి నిర్వహించిన రక్తదాన శిబిరంలో 75 మంది రక్తదానం చేయగా ఈసారి దాదాపు 120 మంది రక్తదానం చేసి ఉదారతను చాటుకున్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల తాసిల్దార్ ప్రదీప్ మాట్లాడుతూ యువకులందరూ ప్రజాసేవలో ఉత్సాహంగా పాల్గొని మరిన్ని కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాలని పిలుపునిచ్చారు. పెద్ద ఎత్తున రక్తదాన శిబిరం జరుగుతుండడంతో భారీగా జనాలు వీక్షించడానికి వచ్చారు.ఈ కార్యక్రమానికి మదనపల్లి ఏరియా హాస్పిటల్ బ్లడ్ బ్యాంక్ నిర్వాహకులు అమరావతి, ఎస్వీ మహేష్ బాబు, రెడ్డి శేఖర్, వినయ్ కుమార్, కళ్యాణ్, ఇమ్రాన్, క ృష?కుమారి మరియు ప్రసాద్ లు రక్తం సేకరించగా, ఈ కార్యక్రమాన్ని మనం సేవా సమితి సభ్యులు కట్ట విజయ్, కోనంగి హరీష్, రియాజ్, ఇంతియాజ్, షేక్ సయ్యద్ బాషా (బబ్లూ), ఎస్.కె నయీమ్ భాష, బుల్లెట్ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## రాజంపేట పార్లమెంట్ పరిధిలో టిడిపిని బలోపేతం చేయడమే లక్ష్యం

**- పార్లమెంటరీ మీడియా కో-ఆర్డినేటర్ మద్దూరి శ్రీపతి స్పష్టం**



**నిమ్మనపల్లె,మేజర్ న్యూస్ :** రాజంపేట పార్లమెంట్ పరిధిలో తెలుగుదేశం పార్టీని బలోపేతం చేయడమే తన లక్ష్యమని ఇటీవల పార్లమెంటరీ మీడియా కో-ఆర్డినేటరుగా ఎంపికైన మద్దూరు శ్రీపతి పేర్కొన్నారు.ఈ సందరరేగా శనివారం ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఎంతో క్రమశిక్షణ కలిగిన పార్టీ అని,నిస్వార్థంగా పనిచేస్తే పదవులు వాటి అంతట అవే లభిస్తాయని స్పష్టం చేశారు.తాము కొన్ని దశాబ్దాలుగా టిడిపిలో కొనసాగుతూ పార్టీ అభివ ృద్ధి కోసం పనిచేస్తున్నామని గుర్తుచేశారు.1994లో నిమ్మనపల్లి పంచాయతీ యూత్ ప్రెసిడెంట్,1996,1998 లో నిమ్మనపల్లి మండల అధ్యక్షుడిగా,2014లో నిమ్మనపల్లి ప్రభుత్వ ఆసుపత్రి చైర్మనుగా బాధ్యతలు నిర్వర్తించడం జరిగిందన్నారు.తాను పార్టీకి చేసిన సేవలకుగాను అధిష్టానం పార్లమెంటరీ మీడియా కో-ఆర్డినేటరుగా ఎంపిక చేయడం ఆనందంగా ఉందన్నారు.తనకు ఈ బాధ్యతలు అప్పగించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,మంత్రి నారా లోకేష్ బాబు,పార్లమెంట్ అధ్యక్షుడు సుగవాసి ప్రసాద్ బాబు,ఎమ్మెల్యే షాజహాన్ బాషా,రాజంపేట పార్లమెంట్ మాజీ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్ ఇతర పార్టీ ప్రముఖులు,కార్యకర్తలకు పేరుపేరునా క ృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు.ఈ పదవి తన బాధ్యతను మరింత పెంచిందని పార్టీని అన్నిరంగాల్లో అభివ ృద్ధి పథంలో నడిపించేందుకు శక్తివంచన లేకుండా పనిచేస్తానని ఆయన స్పష్టం చేశారు.అదేవిధంగా త్వరలో జరుగబోవు స్థానిక సంస్థలు ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుతామని ఆయన వెల్లడించారు.

## ఘనంగా యుటిఎఫ్ - 2026 క్యాలెండర్ ఆవిష్కరణ




**మదనపల్లె,మేజర్ న్యూస్ :** పట్టణంలో ఉప విద్యాశాఖ అధికారి కార్యాలయంలో డివైఈఓ లోకేశ్వర్ రెడ్డి మరియు మదనపల్లి మండల విద్యాశాఖ అధికారులచే యుటిఎఫ్ - 2026 డైరీ మరియు క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి డివిజన్ పరిధిలోని యుటిఎఫ్ మండలాల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు,జిల్లా నాయకులు హాజరయ్యారు.ఈ సందరరేగా యుటీఎఫ్ డిస్ట్రిక్ట్ కౌన్సిలర్ టి.అబ్దుల్ నాదిర్షా వలి మాట్లాడుతూ యుటిఎఫ్ డైరీ,క్యాలెండర్ల రూపకల్పన అదు ్తంగా ఉందని ప్రశంసించారు.2026వ సంవత్సరం యుటిఎఫ్ మరింత ద ృఢంగా తయారు చేయడానికి ప్రణాళికల సిద్ధం చేస్తామన్నారు.ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో యుటిఎఫ్ ముందు వరుసలో ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు ఎం.రవీంద్ర,మండల ప్రెసిడెంట్ ఎం.గోబ్రియా నాయక్ పాల్గొని జయప్రదం చేశారు.




## అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**-నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు.**

**-ఒంటిమిట్ట టిడిపి నాయకులకు, కార్యకర్తలకు చమర్తి దిశా నిర్దేశం**



**ఒంటిమిట్ట,మేజర్ న్యూస్:** ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి నాయకుడు,కార్యకర్త పై ఉందని నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేసారు. శనివారం స్థానిక మండల పార్టీ కార్యాలయం మండల స్థాయి కార్యకర్తల సమీక్షా సమావేశాన్ని నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు నిర్వహించారు.ఈ సందరరేగా చమర్తి మాట్లాడుతూ టిడిపి నాయకులు నిరంతరం ప్రజలతో మమేకమవుతూ ఉండాలన్నారు.అదేవిధంగా సూపర్ సిక్స్ వంటి పథకాలను అమలు చేస్తున్నామని, గ్రామస్థాయిలో ప్రతి కార్యకర్త పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత తీసుకోవాలన్నారు. అదేవిధంగా ఏ స్థాయిలో ఉన్న నాయకులైన స్థానికంగా ఉన్న గ్రామ మండల కమిటీలతో కలసి పని చేయాలని అన్నారు.గ్రామ నాయకులు మండల నాయకులు వారితో చర్చించి వారిని కలిపేటటువంటి బాధ్యత తీసుకోవాలన్నారు. అనంతరం మాధవరం,నడింపల్లె,కొండ మాచుపల్లె, గ్రామస్థాయిలో పార్టీ బలోపేతానికి విడివిడిగా చర్చించి నాయకులకు,కార్యకర్తలకు చమర్తి జగన్ మోహన్ రాజు పలు విషయాలపై దిశా నిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు, జడ్పిటిసి,ఎంపీటీసీ,గ్రామ అధ్యక్షులు కన్వీనర్లు,క్లస్టర్ ఇన్చార్జులు, పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## వైద్యానికి ఆసుపత్రికి వచ్చి మహిళ మృతి చెందడం విచారకరం

**- మదనపల్లె వైసిపి సమన్వయకర్త నిసార్ అహ్మద్ విచారం**



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** స్థానిక జిల్లా ఆసుపత్రిలో చికిత్సకు వచ్చిన మహిళ వైద్యం అందక వరండాలో పడుకుని ప్రాణాలు విడిచిన ఘటన మానవీయతకు మాయని మచ్చగా మిగిలిపోతుందని వైసిపి సమన్వయకర్త నిసార్ అహ్మద్ ఆవేదన వ్యక్తం చేశారు.శనివారం సాయంత్రం అవెన్యూ రోడ్డులోని వైసిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో నిసార్ అహ్మద్ విలేఖరులతో మాట్లాడుతూ తంబళ్లపల్లె నియోజకవర్గం,బలకవారిపల్లికి చెందిన మల్లమ్మ శుక్రవారం ఆసుపత్రికి చికిత్సకోసం రావడం జరిగిందన్నారు. ఆసుపత్రి సిబ్బంది చికిత్స అందించక నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో ఆసుపత్రి వరండాలో నిరీక్షిస్తూ ప్రాణాలు విడిచినట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు.ప్రభుత్వ వైద్యశాలలో వైద్యం అందక మృతిచెందిన ఘటనపై కూటమి ప్రభుత్వం స్పందించకపోవడం విచారకరమన్నారు. ఘటనపై సమగ్ర విచారణ జరిపించాలన్నారు.భాధిత కుటుంబానికి ప్రభుత్వం పరిహారం అందజేయాలని,బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ ఆసుపత్రిలో ఇలా వుంటే పిపిపి విధానం వస్తే ఎలా వుంటుందో ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు.మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి 17 మెడికల్ కళాశాలలు తీసుకుని వస్తే వాటిని ప్రభుత్వం నిర్వహించకుండా పిపిపి విధానంలో అమలు చేస్తామని చెప్పడం సిగ్గుచేటన్నారు.ప్రభుత్వ మెడికల్ కాలేజీలు నిర్వహిస్తే జగన్మోహన్ రెడ్డికి పేరు వస్తుందనే సిఎం చంద్రబాబు నాయుడు పిపిపి విధానంలో అమలు చేయడానికి చూస్తున్నారని ఆరోపించారు.ప్రభుత్వం నిర్వహించే హాస్పిటల్లో ఇలా వుంటే,పిపిపి విధానంలో మెడికల్ కాలేజీలువస్తే ఇంక దుర్భరమైన విధానం వుంటుందన్నారు.జరిగిన ఘటనపై సమగ్ర విచారణ చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మేధావులు ఫోరం రాష్ట్ర కార్యదర్శి వి.ఎస్.రెడ్డి, కౌన్సిలర్లు పాల్ చంద్రశేఖర్,ఈశ్వర్ నాయక్,కొత్తపల్లి మహేష్ బాబు,చిప్పిలి మల్లికార్జున రెడ్డి,చరణ్, నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు వరం కిసాన్ ధన్ ఆరోగ్య యోజన

రాజంపేట రూరల్, మేజర్ న్యూస్ రాజంపేట రైతులు కిసాన్ ధన్ ఆరోగ్య యోజన భీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని పివిఆర్ గ్రూప్ ఆర్గనైజెషన్స్ ఆధ్వర్యంలో రాజంపేట మండలం , మిట్టమీద పల్లి, కూచి వారి పల్లి, రాజంపేట టౌన్, రైతులకు అవగాహన కల్పించారు. కిసాన్ ధన ఆరోగ్య యోజన ప్రయోజన పథకం రైతుల కోసం ప్రత్యేక ఇన్సూరెన్స్ పథకం. ఈ పథకం ద్వారా రైతులు సభ్యత్వం తీసుకోవడం వల్ల రైతుల సహాయం కోసం రైతులకు రూ.25,000 వేలు వరకు పంట నష్టపరిహారం , రూ.50,000 వేల రూపాయలు వరకు రైతుకు ఏదైనా ప్రమాదం జరిగితే ప్రమాద బీమా, 3 లక్షల వరకు ప్రమాద మరణంతో పాటు పీటీడీ, పీపీడీ కవర్ చేయబడతాయన్నారు. అదేవిధంగా కిసాన్ ధన్ సభ్యత్వ కార్డు పొందిన వారికి సి ఎస్ ఆర్ ఫండ్ ద్వారా 30 శాతం సబ్సిడీతో పశువుల షెడ్ల నిర్మాణానికి మరియు పుట్టగొడుగుల పెంపకం, పాల సేకరణ కేంద్రాలు, ఫిషరీస్ మొదలగు వాటికి సి ఎస్ ఆర్ ఫండ్ ద్వారా సబ్సిడీతో ఇవ్వడం జరుగుతుంది దీనికి సంబంధించిన పూర్తి వివరాల కోసం మీ మండల కోఆర్డినేటర్ని సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య, నెల్లూరు జిల్లాల ఇంచార్జ్ ఎన్ వెంకటేశ్వర్లు, రాజంపేట నియోజకవర్గ ఇన్చార్జ్ బి నాగేంద్రప్రసాద్, కోఆర్డినేటర్స్ జి చింతలపురి రజని, మైలా నాగేశ్వరి, నూసేటి గంగా భవాని తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్ర హ్యూమన్ రైట్స్ డిఫెన్స్ కౌన్సిల్ జనరల్ సెక్రెటరీగా మదన్ మోహన్



**రామాపురం, మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా పరిధిలోని వీరబల్లి మండలానికి చెందిన మోడెం మదన్ మోహన్ ఏపీ హ్యూమన్ రైట్స్ డిఫెన్స్ కౌన్సిల్ జనరల్ సెక్రటరీగా నియమితులయ్యారు. శనివారం తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాదులోని ప్రధాన కార్యాలయంలో రియాన్ అంతర్జాతీయ మానవ హక్కుల రక్షణ మండలి డైరెక్టర్ ఎం.కె.జాన్ వెస్లీ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నట్లు మదన్ మోహన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవ హక్కులు వ్యక్తులకు వారిగౌరవాన్ని, హుందాతనాన్ని కాపాడుకోవడానికి, సమాజంలో సమానంగా జీవించడానికి శక్తినిస్తాయని అన్నారు. ప్రభుత్వాలు మరియు ఇతరుల నుండి రక్షణ పొందేలా చేస్తాయని ఆనన్నారు. ప్రజలకు అన్యాయం జరిగిన న్యాయపోరాటం చేసి హక్కులను కాపాడుటకు కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పదవి రావడానికి సహకరించిన డైరెక్టర్ ఎం.కె. జాన్ వెస్లీ, రియాన్ ఇంటర్నేషనల్, హ్యూమన్ రైట్స్ చీఫ్ ఇన్చార్జి షబ్బీర్,ఆసంస్థ రాష్ట్ర సభ్యులకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

# చిన్నపిల్లల సంరక్షణే మా ధ్యేయం : సిడిపిఓ భాగ్యమ్మ




**ములకలచెరువు, మేజర్ న్యూస్:** ములకలచెరువు మండలంలోని వేపురికోట పంచాయతీ రెడ్డివారిపల్లి అంగన్వాడి కేంద్రంలో బి.కొత్తకోట ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని సిడిపిఓ భాగ్యమ్మ అన్ని అంగన్వాడి కేంద్రాలలో (ఇసిసిఇ) చిన్నపిల్లల సంరక్షణ మరియు విద్యా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా భాగ్యమ్మ మాట్లాడుతూ 3 నుండి 6 సంవత్సరాల లోపు పిల్లలకు పాఠశాలలోని వస్తువుల ద్వారా పాత పాటలు, బొమ్మల ద్వారా ప్రీస్కూల్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దీని ద్వారా పిల్లలకు శారీరకా అభివృద్ధి, భాషా వృద్ధి, మేధావృద్ధి, సృజనాత్మకాభివృద్ధి, సాంఘిక భావోద్వేగా అభివృద్ధిల గురించి పిల్లలకు తెలియజేయడం జరుగుతుందన్నారు. అన్ని అంగన్వాడి కేంద్రాలలో ఈ కార్యక్రమాలను విరివిగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.వీటితో పాటు చిన్న పిల్లలకు విద్యను అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ భాగ్యమ్మ, అంగన్వాడి టీచర్ వెంకటరమణమ్మ, లలితమ్మ, హెల్పర్ శైలజ, ఈశ్వరమ్మ, పిల్లల తల్లులు పాల్గొన్నారు.

# రేపటి నుంచి మండల స్థాయిలో అథ్లెటిక్స్ వాలీబాల్ కబడ్డీ పోటీలు

**నందలూరు మేజర్ న్యూస్:** స్వర్ణాంధ్ర మదర్ ల్యాండ్ విక్టరీ స్కౌట్ గ్రూప్ సంస్థ 27వ వార్షికోత్సవం సందర్భంగా ఈనెల 29 నుండి మండల స్థాయిలో అథ్లెటిక్స్, వాలీబాల్, కబడ్డీ పోటీలు నిర్వహించనున్నట్లు ఆ సంస్థ అధ్యక్షులు వేపగుంట శ్యామరాజ్ తెలిపారు. ఈ పోటీలకు ముఖ్య అతిథులుగా పాల్గొనాలని ఎంపీపీ మేడా విజయభాస్కర్ రెడ్డి కి ఆహ్వాన పత్రికను వేపగుంట సాంరాజ్ శనివారం అందజేశారు. ఈ సందర్భంగా సాంరాజ్ మాట్లాడుతూ మండలంలోని నాగిరెడ్డిపల్లె మేజర్ గ్రామపంచాయతీ అరవపల్లి లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానం నందు ఈనెల 29వ తేదీన అథ్లెటిక్స్, 30వ తేదీన వాలీబాల్, 31వ తేదీన కబడ్డీ పోటీలు నిర్వహిస్తామని అన్నారు. మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాల విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొనవచ్చునని అన్నారు. ప్రతిరోజు ఉదయం 10 గంటలకు పోటీలు ప్రారంభించడం జరుగుతుందని అన్నారు. ఈ అవకాశాన్ని క్రీడాకారులు వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ సభ్యులు కరిముల్లా ఖాన్, ఎంపీడీవో కే ఆర్ ఎం ప్రసాద్, వైస్ ఎంపీపీ తుమ్మల భావన శ్రీధర్ గౌడ్, అనుదీప్ తదితరులు పాల్గొన్నారు.



# నూతన కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన లక్ష్మీ నారాయణ





**రాజంపేట, మేజర్ న్యూస్:** రాజంపేట మున్సిపాలిటీ అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తానని నూతనంగా బాధ్యతలు చేపట్టిన కమిషనర్ లక్ష్మీనారాయణ అన్నారు. శనివారం రాజంపేట మున్సిపాలిటీ నూతన కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న రోజుల్లో మున్సిపాలిటీ అభివృద్ధికి అన్ని రకాలుగా తన వంతు సహాయ సహకారాలు అందిస్తానన్నారు. ప్రజలకు ఇలాంటి ఇబ్బందులు కలగకుండా పనిచేస్తానన్నారు. ప్రధానంగా పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక చర్యలు చేపడతామని తెలియజేశారు. ప్రజల కూడా చెత్తా చెదారం రోడ్లపై వేయకుండా మున్సిపల్ కార్మికులకు సహకరించాలన్నారు. ప్రజల సహకారంతోనే మున్సిపాలిటీ అభివృద్ధి అన్ని విధాలుగా జరుగుతుందన్నారు. అనంతరం సబ్ కలెక్టర్ హెచ్ ఎస్ భావన ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. ప్రజా ప్రతినిధుల సహకారంతో రాజంపేట మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. అంతకుముందు మున్సిపల్ కార్యాలయం సిబ్బంది నూతన కమిషనర్ కు స్వాగతం పలికి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. వీరి వెంట నందలూరు యువ న్యాయవాది వి. వినయ్ కుమార్ పాల్గొన్నారు.

# టిడిపి రాజంపేట పార్లమెంట్ కార్యదర్శిగా మాజీ సర్పంచ్ గడ్డం అంజమ్మ నియామకం



**కలికిరి మేజర్ న్యూస్:** తెలుగుదేశంపార్టీ రాజంపేట పార్లమెంట్ కార్యదర్శిగా కలికిరి మాజీ సర్పంచ్ గడ్డం అంజమ్మ నియమితులయ్యారు. ఈ మేరకు శనివారం కలికిరి మండలం నగిరి పల్లి గ్రామంలో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు నియోజకవర్గ శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి,సింగిల్ విండో చైర్మన్ నల్లారి చంద్ర కుమార్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలు కప్పి పుష్ప గుచ్ఛం అందించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గడ్డం అంజమ్మ మాట్లాడుతూ తనను రాజంపేట పార్లమెంట్ కార్యదర్శిగా నియమించిన ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా తనకు పదవి రావడానికి సహకరించిన సింగిల్ విండో చైర్మన్ నల్లారి చంద్ర కుమార్ రెడ్డి కి, మాజీ సర్పంచ్ నల్లారి లక్ష్మీకర్ రెడ్డి కి అంజమ్మ కృతజ్ఞతలు తెలిపారు. అంజమ్మ కు రాజంపేట పార్లమెంట్ కార్యదర్శిగా నియమకపదవి దక్కడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ టీడీపీ శ్రేణులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు మల్లి రెడ్డి, వెంకట రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మాలతి, రెడ్డి వారి యోగేష్ రెడ్డి, వాటర్ షెడ్ రవి, నిజాం, జనార్ధన్ గౌడ్, దినకర్, శ్రీనివాస్ వర్మ, జ్ఞాన, తదితరులు పాల్గొన్నారు.

# రాజంపేటను జిల్లా కేంద్రంగా ప్రకటించాలి : కెఎస్‌యుఎఫ్





**రైల్వేకోడూరు మేజర్ న్యూస్:** రైల్వే కోడూరులో రాజంపేట జిల్లా కేంద్రం కోసం నిరసనలు కొనసాగు తున్నాయి. కె ఎస్ యు ఎఫ్. యూనియన్ ప్రెసిడెంట్ బండారు మల్లికార్జున నేతృత్వంలో 15వ రిలే నిరాహార దీక్ష జరుగుతోంది. ఈ దీక్షకు జేఏసీ నాయకులు, జనసేన, బిజెపి నాయకులు సంఘీభావం తెలిపారు. రాజంపేట జిల్లా కేంద్రం కోసం కోడూరులో ఉన్న అన్ని పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు, యాజమాన్యం భారీ ర్యాలీలో పాల్గొన్నారు. రాజంపేట జిల్లా కేంద్రం చేయాలని డిమాండ్ చేశారు. జేఏసీ నాయకులు, నార్జాల హేమరాజ్, పోతురాజు నవీన్, సిహెచ్ రమేష్ బాబు, ముత్యాల కిషోర్, ఈ జెఎసి నాయకులు ముత్యాల పెంచలయ్య, ఎస్ ఎన్ శ్రీనివాసులు, తులసి, కుమార్ మరియు రైల్వే కోడూరులో ఉన్న అన్ని పాఠశాలల యాజమాన్యం సభ్యులు మరియు జనసేన నాయకులు ముద్దపోల రామసుబ్బయ్య, ముద్ద పోలు సభాపతి, నాగోల్ అమర్, సర్పంచ్ గోపి, ఎమ్మార్పీఎస్ రాధాకృష్ణ, బిజెపి కుపాల జ్యోతి, మల్లెం హేమంత్ కుమార్, సర్పంచ్ చంద్రశేఖర్, మావిళ్ళ సుబ్బయ్య (సర్పంచ్) మేధావులు, సామాజిక కర్తలు, ప్రజలు పాల్గొని రిలే నిరాహార దీక్షకు భారీ ర్యాలీకి సంఘీభావం తెలిపారు.

# ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది నిర్లక్ష్యం వల్లే మహిళ మృతి

**- బీవైఎస్ రాష్ట్ర అధ్యక్షుడు పునీత్ కుమార్ ఆగ్రహం**

మదనపల్లె,మేజర్ న్యూస్ : మదనపల్లి ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో వైద్యులు,సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా తంబళ్లపల్లెకు చెందిన ఒక మహిళ ప్రాణాలు కోల్పోవడం అత్యంత విచారకరమని బహుజన యువసేన (బీవైఎస్) రాష్ట్ర అధ్యక్షుడు పునీత్ కుమార్ మండిపడ్డారు.శనివారం మదనపల్లిలోని బీవైఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈ ఘటనకు సంబంధించిన ముఖ్య అంశాలను వివరించారు.తంబళ్లపల్లె నుండి అత్యవసర స్థితిలో చికిత్స కోసం వచ్చిన మహిళను అడ్మిట్ చేసుకోకుండా కనీస మానవత్వం లేకుండా సిబ్బంది బయటకు పంపించేశారన్నారు.ఆసుపత్రి వెలుపల కటిక చలిలో రాత్రంతా గడపడం వల్ల,సరైన వైద్యం అందక ఆ మహిళ అక్కడికక్కడే మృతి చెందడం హృదయ విదారకమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వ ఆసుపత్రులలో డ్యూటీ డాక్టర్లు సమయానికి అందుబాటులో ఉండటం లేదని,డ్యూటీ సమయంలో వారు ప్రైవేట్ క్లినిక్‌లలో పనిచేస్తున్నారని ఆరోపించారు.స్థానికంగా చికిత్స అందించకుండా కావాలనే తిరుపతి లేదా బెంగళూరు ఆసుపత్రులకు రెఫర్ చేస్తున్నారని,దీనివల్ల రోగులు దారిలోనే ప్రాణాలు వదులుతున్నారని విమర్శించారు.ఆసుపత్రిలో కనీస మందులు కూడా అందుబాటులో లేకపోవడం శోచనీయమన్నారు.గతంలో అనేకసార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని గుర్తుచేశారు.జిల్లా కలెక్టర్ మరియు సబ్ కలెక్టర్ వెంటనే మదనపల్లి ఆసుపత్రిని తనిఖీ చేసి?బాధ్యులైన వైద్యులు మరియు సిబ్బందిపై కఠినమైన క్రిమినల్ చర్యలు తీసుకోవాలని,?విధుల్లో నిర్లక్ష్యం వహించే సిబ్బందిని వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.?ప్రభుత్వ ఆసుపత్రులను నమ్ముకుని వచ్చే పేదల ప్రాణాలతో చెలగాటం ఆడితే ఊరుకునేది లేదని,బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు బహుజన యువసేన పోరాటం చేస్తుందని పునీత్ కుమార్ స్పష్టం చేశారు.



సూర్య
www.suryaa.com




## 30న మెగా జాబ్ మేళా

**పీలేరు మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా పీలేరు డిసెంబర్ ఈ నెల 30 వ తేదీన సిఎన్ఆర్ డిగ్రీ కళాశాలలో జరగబోవు మెగా జాబ్ మేళా సంబంధించి ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి జాబ్ మేళా సంభందించి కరపత్రాలు ఆవిష్కరించారు. ఈమేరకు ఈ జాబ్ మేళా నందు 14 కంపెనీలు పాల్గొననున్నాయి. అందులో దాదాపు 500 పైగా ఉద్యోగాలు అవకాశాలు కల్పించున్నారు. ముఖ్యంగా బ్యాంకింగ్, మ్యానుఫ్యాక్చరింగ్, ఫైనాన్స్, ఇన్సూరెన్స్, వెహికల్, సర్వీస్ సెక్టార్ సంభందించిన కంపెనీలు ఇంటర్వ్యూలు నిర్వహించనున్నారు. పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి నియోజకవర్గంలోని యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం ప్రధాన ద్యేయంగా మెగా జాబ్ మేళాను అందుబాటులోకి తెచ్చామని అన్నారు. ఈ మెగా జాబ్ మేళా ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ సహకారంతో ప్రతి 3 నెలలకు ఒకసారి పీలేరు నియోజకవర్గంలో నిర్వహించాలని భావిస్తున్నామని అన్నారు.ఈ అవకాశాలను నియోజకవర్గ ప్రజలు నిరుద్యోగులుకు తెలియ పరచి ఈ నెల 30వ తారీఖున పీలేరులో సి.ఎన్.ఆర్ డిగ్రీ కళాశాల నందు ఉదయం 9.30నిల నుండి ఇంటర్వ్యూలు జరుగును. ఈరోజు జరిగిన మెగా జాబ్ మేళా పోస్టర్ ఆవిష్కరణలో కూటమి శ్రేణులు, అనుబంధ సంఘాలు నల్లారి అభిమానులు, కాలేజీ కరస్పాండెంట్ విజయ్ భాస్కర్ రెడ్డి, ఏపీ స్కిల్ డెవలప్మెంట్ కోఆర్డినేటర్ వెంకటేష్ , పీలేరు లోకల్ కోఆర్డినేటర్ హరీష్ , పాల్గొన్నారు.

## ఆదిత్య కళాశాలలో మాస్టర్ మైండ్ క్యాంపస్ డ్రైవ్

**- ఉద్యోగాలకు ఎంపికైన 16 మంది విద్యార్థులు**




**బి.కొత్తకోట,మేజర్ న్యూస్:** పట్టణంలోని స్థానిక రంగసముద్రం రోడ్డు నందు గల ఆదిత్య డిగ్రీ కళాశాలలో శనివారం మాస్టర్ మైండ్ చెన్నై వారు క్యాంపస్ డ్రైవ్ నిర్వహించారు. ఈ డ్రైవ్ లో ఫైనల్ ఇయర్ విద్యార్థినీ,విద్యార్థులకు గ్రూప్ డిస్కషన్ హెచ్ఆర్ రౌండ్లు నిర్వహించారు.ప్రతిభ కనబరిచిన 16 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థులకు 2.3 వార్షిక వేతనం అందజేస్తారు.ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఆదిత్య డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎల్.ప్రసాద్,వైస్ ప్రిన్సిపల్ రాజేంద్ర నాయక్ అభినందించారు. ఈ ఇంటర్వ్యూలో కంపెనీ హెచ్ఆర్లు మురళీకృష్ణ,సునీల్ కుమార్,ప్లేస్మెంట్ ఆఫీసర్స్ లోకేష్,మహబూబ్ బాషా మరియు అధ్యాపకులు పాల్గొన్నారు.

## టిడిపికి వీరవిధేయురాలు తలారి రాధమ్మ

**- రాజంపేట పార్లమెంటరీ ఉపాధ్యక్షురాలిగా నియామకం**

**- శుభాకాంక్షలు తెలిపిన పార్టీ నాయకులు,కార్యకర్తలు**





**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీకి వీరవిధేయురాలిగా గుర్తింపు తెచ్చుకున్న మదనపల్లె పట్టణానికి చెందిన తలారి రాధమ్మను రాజంపేట పార్లమెంటరీ ఉపాధ్యక్షురాలిగా ఇటీవల ఆ పార్టీ అధిష్టానం నియమించింది. ఆమె నియామకం పట్ల పలువురు టిడిపి నాయకులు,కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తలారి రాధమ్మ టిడిపి కార్యక్రమాల్లో పాల్గొంటూ,పార్టీ బలోపేతానికి కృషి చేశారన్నారు.కౌన్సిలరుగా ప్రజలకు విశేషమైన సేవలు అందించారని కొనియాడారు.వైసీపి పాలనలో ఆపార్టీ దాడులు,దౌర్జన్యాలపై పోరాటం చేశారని,ఎద్దురొడ్డి నిలబడి అధిష్టానం దృష్టిని ఆకర్షించారన్నారు.ఆమె సమర్ధతను గుర్తించి రాజంపేట పార్లమెంటరీ ఉపాధ్యక్షురాలిగా ఎంపిక చేయడం ప్రశంసనీయమన్నారు.అనంతరం తలారి రాధమ్మ మాట్లాడుతూ తనని రాజంపేట పార్లమెంట్ ఉపాధ్యక్షురాలిగా నియమించడం ఆనందంగా ఉందన్నారు.ఈ పదవి తన బాధ్యతను మరింత పెంచిందని,రాజంపేట పార్లమెంటు పరిధిలో పార్టీ బలోపేతానికి శాయశక్తులా కృషి చేస్తానని ఆమె స్పష్టం చేశారు.తనకు రాజంపేట పార్లమెంటు ఉపాధ్యక్షురాలిగా అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,మంత్రి నారా లోకేష్,పార్లమెంట్ అధ్యక్షుడు ప్రసాద్ బాబు,ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా ఇతర పార్టీ ప్రముఖులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు.

# మామిడి తోటల్లో రసాయనిక వ్యవసాయం వద్దు, సేంద్రీయ వ్యవసాయం హద్దు



**పీలేరు మేజర్ న్యూస్:** మామిడి భారతదేశంలోనే కాకుండా ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో ప్రధాన ఆర్థిక పంటగా విస్తృతంగా సాగు చేయబడుతోంది. అయితే ఇటీవల కాలంలో ఎక్కువ దిగుబడుల ఆశతో రసాయన ఎరువులు, కీటకనాశినుల వినియోగం అధికమై, నేల, పర్యావరణం మరియు మన ఆరోగ్యంపై దుష్ప్రభావాలు చూపుతోంది. ఈ నేపథ్యంలో మామిడి తోటల్లో రసాయనిక వ్యవసాయం కన్నా సేంద్రీయ వ్యవసాయం ఎంతో మేలు చేస్తుంది అనే విషయం మరింత స్పష్టమవుతోంది. రసాయన ఎరువుల అధిక వినియోగం వల్ల నేలలోని సూక్ష్మజీవులు నశించి, నేల సారవంతం తగ్గిపోతుంది. సేంద్రీయ వ్యవసాయంలో వర్మి కంపోస్ట్, ఎఫ్.వై.ఎం (పశువుల ఎరువు), గ్రీన్ మాన్యూరింగ్, జీవ ఎరువులు వంటివి వాడడం వల్ల నేలలో సూక్ష్మజీవుల చలనం పెరిగి, దీర్ఘకాలిక సారవంతం కొనసాగుతుంది. సేంద్రీయ పద్ధతిలో పండించిన మామిడిలో రుచి, సువాసన, తీపి సహజంగా మెరుగ్గా ఉంటుంది. రసాయన అవశేషాలు లేకపోవడం వల్ల వినియోగదారులకు సురక్షితమైన ఫలాలు లభిస్తాయి. అంతేకాకుండా సేంద్రీయ మామిడికి మార్కెట్లో మంచి డిమాండ్ మరియు అధిక ధర లభిస్తుంది. రసాయన కీటకనాశినులు నీటి వనరులను కలుషితం చేసి, ఉపయోగకరమైన కీటకాలను (తేనెటీగలు, మిత్ర కీటకాలు) నాశనం చేస్తాయి. సేంద్రీయ వ్యవసాయంలో ఎన్ ఎస్కేఈ ద్రవణం,అనిమీల్ ద్రావణం, ట్రైకోడెర్మా, మరియు బవేరియా వంటి జీవ ఆధారిత పద్ధతులు వాడటం వల్ల పర్యావరణ సమతుల్యత నిలబడుతుంది.

### రైతు ఆరోగ్యానికి భద్రత

రసాయన మందుల పిచికారీ సమయంలో రైతులు అనేక ఆరోగ్య సమస్యలకు గురవుతారు. సేంద్రీయ పద్ధతులు ఉపయోగించడం వల్ల చర్మ, శ్వాసకోశ, నరాల సంబంధిత సమస్యలు తగ్గుతాయి. రైతు కుటుంబం ఆరోగ్యంగా ఉంటుంది.ప్రారంభ దశలో కొంత శ్రమ ఎక్కువగా అనిపించినా, దీర్ఘకాలంలో సేంద్రీయ వ్యవసాయం ఖర్చులను గణనీయంగా తగ్గిస్తుంది. సొంతంగా తయారు చేసుకునే జీవ ఎరువులు, కషాయాలు వాడడం వల్ల పెట్టుబడి తగ్గి, లాభాలు స్థిరంగా పెరుగుతాయి.రసాయనిక వ్యవసాయం తక్షణ లాభాలు ఇచ్చినా, భవిష్యత్‌లో నేల నాశనానికి దారి తీస్తుంది. సేంద్రీయ వ్యవసాయం మాత్రం తరతరాలకు ఉపయోగపడే విధంగా నేల, నీరు, వాతావరణాన్ని కాపాడుతుంది.మామిడి తోటల్లో సేంద్రీయ వ్యవసాయం అనేది కేవలం ఒక ప్రత్యామ్నాయం మాత్రమే కాదు, అవసరం. రైతు, వినియోగదారు, పర్యావరణం ముగ్గురికీ మేలు చేసే మార్గం సేంద్రీయ వ్యవసాయమే. కాబట్టి ప్రతి మామిడి రైతు రసాయనాల మీద ఆధారాన్ని తగ్గించి, సేంద్రీయ పద్ధతుల వైపు అడుగులు వేయడం నేటి అవసరం.మామిడిలో ప్రకృతి వ్యవసాయమే పరిష్కారం బోదేషావలి, ప్రకృతి వ్యవసాయ నిపుణుడు గత మూడేళ్లుగా మామిడిలో సంక్షోభం ఉంటోంది. ఇబ్బడిముబ్బడిగా పెరిగి పోతున్న రసాయనిక ఎరువుల వాడకం, విపరీతమైన వాతావరణ పరిస్థితులు, రసాయనిక అవశేషాల కారణంగా పడిపోతున్న ఎగుమతుల కారణంగా మామిడి రైతులు నష్టపోతున్నారు ఈ పరిస్థితి చక్కబడాలంటే పూర్తిగా ప్రకృతి వ్యవసాయ పద్ధతులు పాటించాలి. వరుసగా మూడేళ్లపాటు ప్రకృతి వ్యవసాయ పద్ధతులు పాటిస్తే భూమితో “పాటు చెట్లు కూడా ఆరోగ్యంగా ఉంటాయి. విదేశాలకు ఎగుమతి చేసే అవకాశం ఉంటుంది. తద్వారా రైతులకు ఆర్థిక ఇబ్బందులు తొలగిపోతాయి.

# గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి రహదారులే కీలకం



**పుల్లంపేట,మేజర్ న్యూస్:** గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి రహదారులే కీలకమని కూడా చైర్మన్ మరియు రైల్వే కోడూరు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ముక్కా రూపానంద రెడ్డి, ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్ అన్నారు.పుల్లంపేట-ఆర్ రాచపల్లి వయా మల్లువారిపల్లి కొత్త తారు రోడ్డు మరియు సిమెంట్ రోడ్డు పనులకు భూమి పూజ కార్యక్రమం లో పాల్గొన్న ముక్కా రూపానంద రెడ్డి అరవ శ్రీధర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వ హయాంలో గ్రామీణ అభివృద్ధికి శ్రీకారంరూ.1.45 కోట్ల రహదారి అభివృద్ధి పనుల ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించిన టీడీపీ పార్టీ ఇంచార్జ్ కూడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి , ప్రభుత్వం విప్ ఎమ్మెల్యే అరవ శ్రీధర్ పుల్లంపేట మండలం నుంచి ఆర్ రాచపల్లి వరకు వయా గారాలమడుగు పంచాయతీ మల్లువారిపల్లి మీదుగా రూ.1 కోటి 45 లక్షల వ్యయంతో చేపట్టనున్న కొత్త తారు రోడ్డు పనులకు సిమెంట్ రోడ్డు పనుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో రైల్వే కోడూరు నియోజకవర్గం టిడిపి పార్టీ ఇంచార్జ్ మరియు కూడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి మరియు ప్రభుత్వ విప్ రైల్వే కోడూరు శాసనసభ్యులు అరవ శ్రీధర్ పాల్గొని కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. ముక్కా రూపానంద రెడ్డి మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో రహదారుల అభివృద్ధి ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు.ప్రజలు, విద్యార్థులు, కార్మికులు సులభంగా రాకపోకలు సాగించేందుకు ఈ రహదారి ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. అరవ శ్రీధర్ మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఈ రహదారి అభివృద్ధి పనులు పూర్తయితే ఈ ప్రాంతానికి శాశ్వత పరిష్కారం లభించడంతో పాటు, ఆర్థిక-సామాజిక అభివృద్ధికి మరింత ఊతం లభిస్తుందని పేర్కొన్నారు. రోడ్డు నిర్మాణంలో నాణ్యతకు ఎలాంటి రాజీ ఉండదని స్పష్టం చేస్తూ, అధికారులు మరియు కాంట్రాక్టర్లు ప్రభుత్వ నిబంధనల ప్రకారం అత్యుత్తమ ప్రమాణాలతో పనులు పూర్తి చేయాలని ముక్కా రూపానంద రెడ్డి,అరవ శ్రీధర్ ఆదేశించారు. వీరితోపాటు ఈఈ సహదేవరెడ్డి, డి ఈ జయప్రకాష్, జెఈ నరేందర్ రెడ్డి, కాంట్రాక్టర్లు పోలీ రాజారెడ్డి, పోలి రాజారాంరెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పుల్లంపేట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కాపెర్ల చంద్రశేఖర్ నాయుడు, మాజీ అధ్యక్షులు ఆరె సుధాకర్ నాయుడు, మాజీ మార్కెట్ కమిటి నేలపాటి రామచంద్రయ్య నాయుడు, నారాయణ నాయుడు, క్లస్టర్ ఇంచార్జ్ సుభాష్ రెడ్డి, వెంకట సుబ్బయ్య యాదవ్, యూనిట్ ఇంచార్జ్ అనపాల చంద్ర,జి.కె సుబ్బారెడ్డి, సుధాకర్ రెడ్డి, భీమిశెట్టిలక్ష్మయ్య,మల్లు రామచంద్ర రెడ్డి,ఆదినారాయణ రెడ్డి, శంకర్ రెడ్డి, రాజారెడ్డి పంజగల వెంకట్,కర్ణం రాజా నాయుడు,పచ్చాహరికృష్ణ,చవనఅంజి,ఓలేటి వెంకట్, కుప్పాల రామకృష్ణయ్య,మణిరెడ్డి, మరియు ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. కూటమి నేతలు, అధికారులు, కార్యకర్తలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.



## వీఎల్ఎస్ఐ రంగంలో పుష్కలమైన ఉద్యోగ అవకాశాలు

### - ఆదిత్య కళాశాలలో ప్రత్యేక అతిథి ఉపన్యాసం



మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ : పుంగనూరు రోడ్డులోని ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాలలోని ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ (ఈసీఈ) విభాగం,టెక్నోవేటర్స్ సహకారంతో వీఎల్ఎస్ఐ ఫిజికల్ డిజైన్ మరియు టైమింగ్ క్లోజర్‌పై పరిశ్రమ దృష్టికోణాలు అనే అంశంపై శనివారం అతిథి ఉపన్యాసాన్ని నిర్వహించారు.ఈ ఉపన్యాసాన్ని ఎన్.విజయ్ కుమార్,సైంటిస్ట్ 'బి' సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ ఆఫ్ టెలిమాటిక్స్ (సి - డాట్) బెంగళూరు అందించారు.ఆయన వీఎల్ఎస్ఐ ఫిజికల్ డిజైన్‌లోని పరిశ్రమ అవసరాలు,టైమింగ్ క్లోజర్‌లో ఎదురయ్యే సవాళ్లు మరియు సెమికండక్టర్ రంగంలోని తాజా ధోరణులపై విద్యార్థులకు విలువైన అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమానికి కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామలింగా రెడ్డి,ప్రిన్సిపాల్ డాక్టర్ రాయుడు పేయ్యాల,మరియు ఈసీఈ విభాగాధిపతి డాక్టర్ కె.వి.వరప్రసాద్ హాజరై కార్యక్రమాన్ని ఉత్సాహపరిచారు.ఈ కార్యక్రమాన్ని ఎస్.హీనా కౌసర్,బి.విజిత సమర్థవంతంగా సమన్వయం చేశారు.ఈసీఈ విభాగానికి చెందిన విద్యార్థులు పాల్గొని,ప్రశ్నోత్తరాల సమయంలో చురుకుగా పాల్గొన్నారు.ఈ ఉపన్యాసం విద్యార్థులకు వీఎల్ఎస్ఐ రంగంలోని కెరీర్ అవకాశాలపై అవగాహన పెంపొందించడంతో పాటు పరిశ్రమకు సిద్ధంగా మారేందుకు ప్రోత్సాహాన్ని ఇచ్చింది.

## ఎస్ టి యు జిల్లా కార్యవర్గంలో పుల్లంపేట ఉపాధ్యాయులు







**పుల్లంపేట,మేజర్ న్యూస్:** రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం (ఎస్ టి యు) అన్నమయ్య జిల్లా కార్యవర్గంలో పుల్లంపేట ఉపాధ్యాయులకు చోటు లభించింది. టీ. కమ్మపల్లి హై స్కూల్ లో పనిచేస్తున్న సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు డి.హరినాథ్ జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. వత్తలూరు హైస్కూల్లో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న ఈ. దేవదాస్ ఆర్థిక కమిటీ సభ్యులుగా ఎన్నికయ్యారు. కేతరాజు పల్లి లో ఎస్జీటీగా పనిచేస్తున్న ఎం.శ్రీనివాసులు జిల్లా కార్యదర్శిగా ఎన్నికయ్యారు. వీరి ఎన్నిక పట్ల మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సయ్యద్ సర్తాజ్ హుస్సేన్, వి. సిద్దయ్య ఆర్థిక కార్యదర్శి ఎం. శివరాం ప్రసాద్, రాష్ట్ర కౌన్సిలర్ బి. నరేంద్రనాథ్,రాష్ట్ర మహిళా కన్వీనర్ జిపి హైమావతి తదితరులు హర్షం వ్యక్తం చేశారు. జిల్లా కార్యవర్గంలో అవకాశం పొందిన ఉపాధ్యాయులు మాట్లాడుతూ మండలంలో అదేవిధంగా జిల్లాలో బాధ్యతాయుతంగా పనిచేసి సంఘం మరింతగా బలపడేందుకు కృషి చేస్తామన్నారు.

## త్రోబాల్ పోటీలలో సత్తాచాటిన మండల విద్యార్థులు

### - జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక

బి.కొత్తకోట,మేజర్ న్యూస్: నెల్లూరు జిల్లాలో జరిగిన రాష్ట్రస్థాయి త్రోబాల్ అసోసియేషన్ పోటీలలో తంబళ్లపల్లి నియోజకవర్గం,బి.కొత్తకోట పట్టణంలోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గురుకులం విద్యార్థులు కె.మనోజ్ కుమార్,టి.మోక్షిత్ సత్తాచాటి వారణాసిలో జరిగే జాతీయ స్థాయి పోటీలకు ఎంపియ్యారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఎన్.ప్రసాద్ మాట్లాడుతూ త్రోబాల్ క్రీడలలో తమ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడం గర్వకారణమన్నారు.ఇదే స్ఫూర్తితో జాతీయ స్థాయి పోటీలలో రాణించి మండల కీర్తిప్రతిష్టలను పెంచాలని ఆకాంక్షించారు.ఎంపికైన విద్యార్థులను ప్రిన్సిపాల్ తోపాటు పి.డి వెంకట శివప్రసాద్ మరియు ఉపాధ్యాయ,ఉపాధ్యాయేతర బృందం అభినందించారు.



## ఆయుర్వేద వైద్యంలో శస్త్రచికిత్సలకు అనుమతి చారిత్రాత్మక నిర్ణయం

### - ఆరోగ్యశాఖ మంత్రికి కృతజ్ఞతలు తెలిపిన డాక్టర్లు దివ్య,దీప్తి వలిగట్ల



**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** 2020లో కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన సెంట్రల్ కౌన్సిల్ ఫర్ ఇండియన్ సిస్టం ఆఫ్ మెడిసిన్ (పోస్ట్ గ్రాడ్యుయేషన్ ఆయుర్వేద ఎడ్యుకేషన్) అమెండ్మెంట్ రెగ్యులేషన్స్ - 2020 ప్రకారం,ఆయుర్వేద శల్య,శలాక్య విభాగాలలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన వైద్యులకు నిర్దిష్టమైన 58 శస్త్రచికిత్సలు నిర్వహించే అర్హత కల్పించిన విషయం తెలిసిందే.అయితే ఈ కేంద్ర నిబంధనలు అమల్లోకి వచ్చి ఐదు సంవత్సరాలు గడిచినా,గత రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడం వల్ల అర్హత కలిగిన అనేక మంది ఆయుర్వేద పోస్ట్ గ్రాడ్యుయేట్ వైద్యులు తమ నైపుణ్యాలను ప్రజలకు ఉపయోగపడేలా వినియోగించలేకపోయారని ఆంధ్రప్రదేశ్ మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ డిస్ట్రిక్ట్ జనరల్ సెక్రెటరీ డాక్టర్ దివ్య వలిగట్ల,ఆంధ్రప్రదేశ్ మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ డాక్టర్ దీప్తి వలిగట్ల సంయుక్తంగా తెలిపారు.శనివారం స్థానిక ది మదనపల్లి ప్రెస్ క్లబ్ నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆయుర్వేద వైద్యులు 58 శస్త్రచికిత్సలు నిర్వహించేందుకు అనుమతి ఇస్తున్నట్లు ఆరోగ్య,వైద్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రకటించడం ఆయుర్వేద వైద్య రంగంలో ఒక చారిత్రాత్మకమైన ముందడుగుగా నిలుస్తుందన్నారు.దశాబ్దాలుగా బెనారస్ హిందు యూనివర్సిటీ (బీ.హెచ్.యు) వంటి ప్రతిష్ఠాత్మక సంస్థల్లో శల్య,శలాక్య పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేసే విద్యార్థులకు ఆయుర్వేద - ఆధునిక వైద్య శాస్త్రాల సమన్వయంతో (ఇంటిగ్రేటెడ్ అప్రోచ్) శిక్షణ అందిస్తున్నారని,ఈ విధానం ద్వారా వైద్యులు శాస్త్రీయంగా,సురక్షితంగా,సమర్థవంతంగా చికిత్స అందిస్తున్నారన్నారు.ఈ విధానాన్ని రాష్ట్రస్థాయిలో అమలు చేయడం వల్ల ప్రజలకు నాణ్యమైన శస్త్రచికిత్సా సేవలు అందుబాటులోకి వస్తాయని,గ్రామీణ,దూర ప్రాంతాల్లో వైద్య సేవలు గణనీయంగా మెరుగుపడతాయన్నారు.అంతేకాకుండా ఆయుర్వేద పోస్ట్ గ్రాడ్యుయేట్ వైద్యుల నైపుణ్యాలు పూర్తిగా వినియోగంలోకి వస్తాయని,ఆయుర్వేద వైద్య వ్యవస్థపై ప్రజల విశ్వాసం మరింత పెరుగుతుందని స్పష్టం చేశారు.ఈ కీలక నిర్ణయానికి చొరవ తీసుకొని,ఆయుర్వేద వైద్యుల న్యాయమైన హక్కులను గుర్తించి,ప్రజారోగ్య ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ముందుకు తీసుకెళ్లిన ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ కి ది మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్,ఆంధ్రప్రదేశ్ తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.

## హ్యాకర్స్ ఇన్ఫోటెక్ సంస్థతో మిట్స్ యూనివర్శిటీ అవగాహన ఒప్పందం

### - ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రామనాథన్ వెల్లడి





**కురబలకోట,మేజర్ న్యూస్ :** మదనపల్లె సమీపంలో గల మిట్స్ డీమ్డ్ టు బీ యూనివర్సిటీ నందు కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఏఐ మెషిన్ లెర్నింగ్) విభాగం పరిశ్రమ - విద్యాసంస్థల మధ్య సహకారాన్ని బలోపేతం చేసి విద్యార్థుల ఉపాధి అవకాశాలను మెరుగుపరచే లక్ష్యంతో చెన్నైకు చెందిన హ్యాకర్స్ ఇన్ఫోటెక్ సంస్థతో శనివారం అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రామనాథన్ తెలిపారు.ఈ ఒప్పందంపై హ్యాకర్స్ ఇన్ఫోటెక్ సీఈఓ చంద్రప్రకాష్ శంకర్ మరియు విభాగాధిపతి డాక్టర్ ఎస్.పద్మ పరస్పరం సంతకాలు చేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ రామమనాథన్ మాట్లాడుతూ ఈ ఒప్పందం ద్వారా విద్యార్థులకు పరిశ్రమ ఆధారిత ఇంటర్న్‌షిప్‌లు,ఆధునిక సాంకేతికతలపై శిక్షణ మరియు ప్లేస్‌మెంట్ సహాయం అందించనున్నట్లు తెలిపారు. ఎంఓయూ అనంతరం చంద్రప్రకాష్ శంకర్ మాట్లాడుతూ ఎథికల్ హ్యాకింగ్ లో కృత్రిమ మేధస్సును ఉపయోగించి సైబర్ నేరగాళ్లు ఉపయోగించే ఆధునిక దాడి పద్ధతులను ఏఐ ముందుగానే అంచనా వేసి,వాటిని అనుకరించడం ద్వారా సిస్టమ్ భద్రతను మెరుగుపరుస్తుందన్నారు.అలాగే నైతిక విలువలు,చట్టపరమైన బాధ్యతలు మరియు ఏఐను బాధ్యతాయుతంగా వినియోగించాల్సిన అవసరాన్ని వివరించారు.విద్యార్థులు సమయానికి తగ్గట్టు నూతన సాంకేతికతలపై అవగాహన పెంచుకోవడం ద్వారా ఉద్యోగ అవకాశాలు పొందవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో విభాగాధిపతి డాక్టర్ ఎస్.పద్మ,అసిస్టెంట్ డైరెక్టర్ - ఇండస్ట్రీ రిలేషన్స్ డాక్టర్ పి.ఎం బాలాజీ,కో-ఆర్డినేటర్స్ వి.శివరామన్,శాయాజ్ అహమ్మద్, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.





## తల్లిదండ్రులు పిల్లలపై శ్రద్ధ వహించాలి

**పుల్లంపేట, మేజర్ న్యూస్:** పుల్లంపేట మండలం ప్రకాశ్ నగర్ కాలనీ మరియు కోనయ్యగారిపల్లి గ్రామం లోని అంగన్వాడీ కేంద్రం లో ఈరోజు ఈ సి సి ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది,ఈ కార్యక్రమం లో సిడిపిఓ రేణుక మాట్లాడుతూ పిల్లలలో 3 - 5 సంవత్సరాల వయసు అనేది ఎంతో ప్రత్యేకం అని,ఈ వయసు పిల్లలో జ్ఞానపక శక్తి ఎక్కువగా ఉంటుందని,తల్లి తండ్రులు కూడా ఇంటి దగ్గర పిల్లల పై శ్రద్ధ వహించాలని ,తదితర విషయాలు తల్లితండ్రులకు తెలియచేయడం జరిగింది.

ఈ కార్యక్రమం లో ఐసిడిఎస్ సూపర్ వైజర్లు జయలక్ష్మి,పార్వతి, అంగన్వాడీ టీచర్ రోజా, హెల్పర్ మేడలమ్మ , స్కూల్ టీచర్ రజియా,సుశీల మరియు గ్రామస్థులు పాల్గొనడం జరిగింది.






# విధేయతకు పట్టం కట్టిన టిడిపి అధిష్ఠానం

**- రాజంపేట పార్లమెంటరీ అధికార ప్రతినిధిగా విజయమ్మ**

**మదనపల్లె,మేజర్ న్యూస్ :** నామినేటెడ్ పదవుల ఎంపికలో తెలుగుదేశం పార్టీ అధిష్టానం విధేయతకు పట్టం కట్టింది.మదనపల్లి పట్టణానికి చెందిన విజయమ్మను రాజంపేట పార్లమెంటరీ అధికార ప్రతినిధిగా నియమించింది.ఈ సందర్భంగా పలువురు టిడిపి నాయకులు మాట్లాడుతూ విజయమ్మ తెలుగుదేశం పార్టీలో ఎన్నో సంవత్సరాలుగా కొనసాగుతూ వివిధ హోదాల్లో సమర్థవంతంగా బాధ్యతలు నిర్వర్తించారన్నారు.మదనపల్లి పట్టణ మహిళా కార్యదర్శిగా,పట్టణ మహిళా అధ్యక్షురాలుగా 15 సంవత్సరాలుగా,ఏడు సంవత్సరాల పాటు రాజంపేట పార్లమెంటరీ మహిళా కార్యదర్శిగా పనిచేశారన్నారు.పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ అధిష్టానం వద్ద తనదైన గుర్తింపు తెచ్చుకున్నారన్నారు.ఆమె సమర్ధతను గుర్తించి ప్రస్తుతం రాజంపేట పార్లమెంటరీ అధికార ప్రతినిధిగా నియమించడం హర్షణీయమన్నారు.అనంతరం విజయమ్మ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అంటే తనకు అంతులేని అభిమానమని,ఆ అభిమానమే తనను ఈ స్థాయికి తీసుకొచ్చిందన్నారు.తనకు ఈ పదవి అప్పగించడం పట్ల ఆనందంగా ఉందని,తన బాధ్యతను మరింత పెంచిందన్నారు.ఈ పదవికి ఎంపిక చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,మంత్రి నారా లోకేష్ బాబు,రాజంపేట పార్లమెంటు అధ్యక్షుడు సువాసి ప్రసాద్ బాబు,ఎమ్మెల్యే షాజహాన్ బాషా,మాజీ రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్ మరియు సహకరించిన పార్టీ నాయకులు,కార్యకర్తలకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు.

# చమర్తి కి కృతజ్ఞతలు తెలిపిన నూతన పార్లమెంట్ ఉపాధ్యక్షులు నాగ ముని రెడ్డి



**సిద్ధవటం మేజర్ న్యూస్:** నూతన రాజంపేట తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ ఉపాధ్యక్షులుగా నియమితులైన నాగముని రెడ్డి శనివారం ఉదయం ఒంటిమిట్ట తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు రాజంపేట నియోజకవర్గ ఇన్చార్జి జగన్మోహన్ రాజును సాల్వాతో సత్కరించి స్వీట్ అందించడం జరిగింది నాగమునిరెడ్డి మాట్లాడుతూ నాకు ఈ పదవి సహకరించిన ప్రతి ఒక్క తెలుగుదేశం పార్టీ నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు శ్రేయోభిలాషులకు శుభాకాంక్షలు తెలిపారు త్వరలో రాబోవు స్థానిక సంస్థల,జడ్పిటిసి, ఎంపీటీసీ,సర్పంచుల, ఎన్నికల్లో నా వంతుగా కష్టపడి పార్టీ ప్రకటించిన అన్ని స్థానాలను కైవసం చేసుకుంటామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో రాజంపేట నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు కాడే చెంచయ్య నాయుడు, ఓబులేష్ నాయుడు తదితరులు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతులకు అందుబాటులో యూరియా

**-మండల వ్యవసాయ శాఖ అధికారి రమేష్ రెడ్డి**

**సిద్ధవటం, మేజర్ న్యూస్:** రైతులకు రైతు సేవ కేంద్రాలలో యూరియా అందుబాటులో ఉందని రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి రమేష్ రెడ్డి తెలిపారు ఈ సందర్భంగా ఆయన మండల కేంద్రమైన సిద్ధవటం లోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో శనివారం మాట్లాడుతూ వంతాటిపల్లి,, బొగ్గిడి వారి పల్లి, జ్యోతి రైతు సేవా కేంద్రాలలో ఒక్కొక్క రైతు సేవ కేంద్రానికి 9. 9, మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని ఆయా ప్రాంతాల రైతులు రైతు పట్టాదారు పుస్తకము ఆధార్ కార్డు తీసుకొని రైతు సేవా కేంద్రానికి వెళ్లాలని సోమవారం నుండి రైతులకు యూరియా పంపిణీ కార్యక్రమం చేపడతామని మండల వ్యవసాయ శాఖ అధికారి రమేష్ రెడ్డి తెలిపారు.







# ముక్కా రూపానందరెడ్డి అరవ శ్రీధర్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన సుగవాసి ప్రసాద్ బాబు

**ఓబులవారిపల్లె మేజర్ న్యూస్:** రైల్వే కోడూరు నియోజకవర్గం ముక్కవారి పల్లిలో టీడీపీ పార్టీ ఇంచార్జ్ కుడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డిని, ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అరవ శ్రీధర్ ను మర్యాదపూర్వకంగా రాజంపేట పార్లమెంట్ టీడీపీ పార్టీ జిల్లా అధ్యక్షులు సుగావాసీ ప్రసాద్ బాబు కలిసారు.రాజంపేట పార్లమెంట్ టీడీపీ పార్టీ జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన సుగావాసీ ప్రసాద్ బాబుకి ముక్కా రూపానంద రెడ్డి , ఎమ్మెల్యే అరవ శ్రీధర్ , ముక్కా వరలక్ష్మి, ముక్కా సాయి వికాస్ రెడ్డి లు శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీ బలోపేతంపై చర్చలు రూపానంద రెడ్డితో అరవ శ్రీధర్ తో సుగావాసీ ప్రసాద్ బాబు మర్యాదపూర్వక భేటీ అయ్యారు.పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరుతూ రాజంపేట పార్లమెంట్ టీడీపీ జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన సుగావాసీ ప్రసాద్ బాబును అభినందించిన ముక్కా రూపానంద రెడ్డి అరవ శ్రీధర్ లు అభినందించారు.నూతన రాజంపేట పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులుగా నియమితులైన సుగావాసీ ప్రసాద్ బాబు శనివారం రైల్వే కోడూరు నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ కుడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డిని , ప్రభుత్వ విప్ రైల్వే కోడూరు శాసనసభ్యులు అరవ శ్రీధర్ ,ముక్కా వరలక్ష్మి ని, ముక్కా సాయి వికాస్ రెడ్డి ని ఓబులువారిపల్లి మండలం ముక్కవారి పల్లిలోని ముక్కవారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. పార్టీ బలోపేతం, రానున్న రాజకీయ కార్యక్రమాలు, ప్రజా




సమస్యలపై కలిసి పనిచేయాల్సిన అవసరంపై నేతలు చర్చించారు. జిల్లాలో తెలుగుదేశం పార్టీని మరింత బలంగా నిలబెట్టేందుకు సమిష్టిగా కృషి చేస్తామని ఈ సందర్భంగా నేతలు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయుకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు భారీగా పాల్గొన్నారు.

# తిమ్మసముద్రం సొసైటీ పాలకవర్గం ప్రమాణ స్వీకారం

**-సభ్యులను సన్మానించిన టిడిపి రాష్ట్ర కార్యదర్శి మండల అధ్యక్షులు**

**సుండుపల్లె మేజర్ న్యూస్:** సుండుపల్లి మండల పరిధిలోని తిమ్మసముద్రం సొసైటీ బ్యాంక్ సింగిల్ విండో అధ్యక్షుడిగా రామనాథరెడ్డి, డైరెక్టర్లుగా చంద్ర నాయక్, రమణమ్మ లు శనివారం సొసైటీ కార్యాలయంలో ప్రమాణ స్వీకారం నిర్వహించారు. వారిచే సొసైటీ సిబ్బంది సంతకాలు చేయించి ప్రమాణం చేయించారు. అనంతరం టిడిపి రాష్ట్ర కార్యదర్శి చప్పిడి మహేష్ నాయుడు, మండల అధ్యక్షులు చప్పిడి రమేష్ నాయుడు లు వారిని పూలమాలలు, శాలువలతో ఘనంగా సత్కరించారు. అనంతరం రాష్ట్ర కార్యదర్శి చప్పిడి మహేష్ నాయుడు మాట్లాడుతూ రైతుల ఆర్థిక అభివృద్ధికి కృషి చేయాలని అలాగే బ్యాంక్ సహకారంతో రైతులు, రైతుల సహకారంతో బ్యాంకులు అభివృద్ధి చెందేలా ఒకరికొకరు సహకరించుకుని బ్యాంకు ను రాష్ట్రం నందు ప్రథమ స్థాయిలో పిలవాలని తెలిపారు. అనంతరం పాలకవర్గం వారు మాట్లాడుతూ తిమ్మసముద్రం సొసైటీ పరిధిలోని ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందిస్తామని, సొసైటీ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని



పాలకవర్గ సభ్యులు తెలియజేశారు.తమ ఎంపికకు కృషి చేసిన టిడిపి నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు ఎండి బాబు, ఎంపీపీ రాజమ్మ, మాజీ మండల అధ్యక్షుడు శివ కుమార్ నాయుడు, శివారెడ్డి, నాగ సుబ్బయ్య, తెదేపా నాయకులు, జనసేన నాయకులు, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా ఆర్ఎస్ఎస్ ఆవిరావే దినోత్సవ వేడుకలు

**తంబళ్లపల్లె, మేజర్ న్యూస్:** తంబళ్లపల్లె మండలంలోని కోసువారిపల్లె చంద్రమౌళేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో శనివారం ఆర్ఎస్ఎస్ 100 సంవత్సరాలు ఆవిరావే దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ఎస్ఎస్ జిల్లా ప్రతినిధి శ్రీనివాసులు మాట్లాడుతూ నేడు హిందూ సమాజం గడప లోపల కులం గడప బయట మనందరం హిందువులమని సగర్వంగా చాటి చెప్పాలని అన్నారు. ధర్మో రక్షితి రక్షిత సిద్ధాంతాన్ని ప్రతి హిందువు పాటించాలని సూచించారు. 1925లో మహారాష్ట్రకు చెందిన డాక్టర్ కేశవరాం బలిదాం హెగ్డే వాల్ ఆర్ఎస్ఎస్ స్థాపించారని నాటి నుండి హిందూ మత సంస్కృతి సాంప్రదాయాలను స్మరిస్తూ మన సంస్కృతిని కాపాడడానికి కృషి చేసినట్లు చెప్పారు. ప్రతి హిందువు విదేశీ సంస్కృతిని విడనాడి స్వదేశీ సంస్కృతి అవలంబించాలని సూచించారు. ముఖ్యఅతిథి కలి చర్ల శ్రీ చిదానందగిరి స్వామి మాట్లాడుతూ నేటి హిందూ సమాజం మేలుకొని మన సంస్కృతి కాపాడి అందరికీ ఆదర్శంగా నిలవాలి అన్నారు. చంద్రమౌళీశ్వర స్వామి ఆలయ అర్చకులు రమణ కుమార్ స్వామి హిందూ ధర్మం పరిరక్షణపై సుదీర్ఘంగా ప్రసంగం చేశారు. తొలుత వీరిని కోసువారిపల్లె గ్రామ ప్రజలు, హిందూ బంధువులు పురవీధుల్లో ఘనంగా ఊరేగింపు నిర్వహించారు. భారత్ మాతాకీ జై నినాదాలతో హోరెత్తించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ భజన కళాకారిణి లక్ష్మీదేవి, ఆర్ఎస్ఎస్ ప్రతినిధులు, హిందూ బంధువులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

